క్లుప్తంగా

బీపీ, సుగర్ పరీక్షలు


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న మహిళలు

సీటీఆర్ఐ: జూలి అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యం లో సిద్ధార్థ్ నగర్‌లో సోమవారం స్థానికులకు బీపీ, సుగర్ పరీక్షలు నిర్వహించారు. అవసర మైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు జూలి అమ్మ మాట్లాడుతూ ప్రతి వారం నగర శివారు ప్రాంతాలలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి మందులు అందిస్తున్నామన్నారు. వివిధ రకాల వ్యాధులపై వారికి అవగాహన కల్పిస్తు న్నామన్నారు. ఉదయం సుగర్ పరీక్ష అనం తరం వారికి అల్పాహారం అందచేసి మళ్లీ సుగర్ పరీక్ష జరిపామన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, డాక్టర్లు పాల్గొన్నారు.

వినియోగదారులు చైతన్యవంతులు కావాలి

కంబాలచెరువు: వినియోగదారులందరూ చైత న్యవంతులు కావాలని, తప్పనిసరిగా చట్టాల గురించి తెలుసుకోవాలని జిల్లా వినియోగదా రుల రక్షణ మండలి సభ్యుడు గొట్టుముక్కల అనంతరావు అన్నారు. స్థానిక ఎస్‌కేవీటీ హైస్కూల్లో కన్స్యూమర్ వాయిస్ ఆధ్వర్యంలో సోమవారం వినియోగదారుల చట్టాలపై అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భం గా అనంతరావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్లో వినియోగదారులు చట్టా లపై అవగాహన కలిగించేందుకు అనేక చర్యలు చేపట్టాయన్నారు. దీనిలో భాగంగా ప్రతి పాఠశాలలోనూ వినియోగదారుల క్లబ్ లను ఏర్పాటు చేశారన్నారు. డీఐ దిలీప్ కుమార్ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే అంద రికీ చట్టాలపై అవగాహన అవసరమన్నారు. వస్తువును కొనుగోలు చేసేముందు గడువు తేదీని కచ్చితంగా చూసుకోవాలన్నారు. కార్య క్రమంలో విజిలెన్స్ కమిటీ సభ్యులు ధర్నాల కోట వెంకటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపా ధ్యాయుడు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు బాపిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుకుంపేట సొసైటీకి బెస్ట్ పీఏసీఎస్ అవార్డు



అవార్డు అందుకుంటున్న హుకుంపేట సొసైటీ చైర్‌పర్సన్, సీఈవో

రాజమహేంద్రవరం రూరల్: హుకుంపేట పీఏ సీఎస్ (సొసైటీ)కి 2023–24 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ పీఏసీఎస్ అవార్డు లభించిం ది. విజయవాడలో ఆప్కాబ్ 62వ ఫార్మేషన్ డే సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్ శాఖల మంత్రి కింజారపు అచ్చె య్యనాయుడు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజ నేయులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామ స్వామి, సీఈవో ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా సొసైటీ చైర్‌పర్సన్ బొప్పన శ్రీనివాస్, పర్సన్ సోము వినాయక్, సీఈవో బొడ్డేటి రాం బాబు అందుకున్నారు.

308 మందికి వైద్య సేవలు

సీతానగరం: స్థానిక కస్తూర్బాగాంధీ ఆశ్రమంలో శ్రీరామకృష్ణ మఠం, వేమగిరికి చెందిన పరమ హంస యోగానంద కంటి ఆసుపత్రుల ఆధ్వర్యం లో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరాల్లో 308 మందికి వైద్య సేవలు అందించారు. డాక్టర్లు సత్యం రమేష్ బాబు, రాయుడు శ్రీనివాస్ రోగు లను పరీక్షించారు. వైద్యశిబిరంలో 235 మందికి, కంటి శిబిరంలో 76 మందికి పరీక్షలు నిర్వహిం చారు. 17 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్లు అవ సరమని గుర్తించి, వారిని ఆపరేషన్ల కోసం వేమగిరి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమం లో ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల, యన్నమని వెంకట నారాయణ పాల్గొన్నారు.

సినిమాలు



శ్యామల	:	సార్ మేడమ్
సూర్యమినీ	:	మహావతార్ నరసింహ
సూర్యప్యాలెస్	:	కింగ్‌డమ్
స్వామి	:	హరిహర వీరమల్లు
అనుశ్రీ	:	హరిహర వీరమల్లు
శివజ్యోతి	:	సార్ మేడమ్
రాజా	:	కింగ్‌డమ్
ఊర్వశి	:	మహావతార్ నరసింహ
మేనక	:	సన్‌ఆఫ్‌సర్దార్–2
రంభ	:	జూనియర్
అప్సర	:	కింగ్‌డమ్
అశోక	:	కింగ్‌డమ్
నామవరం		
వీఎస్ మహల్	:	కింగ్‌డమ్
ధవళేశ్వరం		
మురళీకృష్ణ	:	కింగ్‌డమ్
కడియం		
వెంకటసూర్య	:	కింగ్‌డమ్

ప్రాంగణం.. చెత్తమయం


ప్రభుత్వ కార్యాలయం వెనుక గుబురుగా పెరిగిన చెట్లు


చిట్టడవిని తలపిస్తున్న వెనుక భాగం

- పిచ్చిమొక్కలతో చిట్టడవిగా మారిన వైటీసీ వెనుక భాగం
- భారీగా పెరిగిపోయిన తుప్పలు
- కార్యాలయాల్లోకి వస్తున్న పాములు
- పట్టించుకోని అధికార గణం

రాజమహేంద్రవరం రూరల్: ఆ ప్రాంగణంలోకి అడు గు పెట్టగానే అబ్బా ఎంత బాగుందో అని మనసుకు అనిపిస్తుంది. అన్ని కార్యాలయాలు అక్కడే ఉండడం తో పనులన్నీ చాలా సులువుగా జరుగుతాయి. ఆ కార్యాలయాల ముందు భాగం ఎంతో అందంగా, స్వచ్ఛంగా కనిపిస్తుంది. కానీ వెనుక మాత్రం పిచ్చి తుప్పలు, పొదలతో చిట్టడవిని తలపిస్తుంది. ధవళే శ్వరం పంచాయతీ పరిధిలోని యూత్ ట్రైనింగ్ సెంట ర్ (వైటీసీ) ప్రాంగణం దుస్థితి ఇది. ప్రతి నెలా మూ డో శనివారం స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ భారత్ కార్యక్రమా లతో పాటు ప్లాస్టిక్ నిషేధం, పరిసరాల పరిశుభ్రత తదితర వాటిపై ప్రజలకు అవగాహన కల్పించే జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంతో పాటు పలు జిల్లా కార్యాలయాలు ఇక్కడే ఉండడం గమనార్హం.

వివరాలు ఇవీ..

ధవళేశ్వరం పంచాయతీ పరిధిలోని వైటీసీ కేంద్రం లో డీపీవో, డ్వామా పీడీ, ఏపీఎంఐడీసీ, సమా చారశాఖ, డీఆర్‌డీఏ పీడీ, స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఏపీఎస్ఎస్‌డీసీ, జిల్లా అగ్ని మాపక అధికారి కార్యాలయం ఉన్నాయి. ప్రాం గణం ముందు భాగం ఎంతో అందంగా కనిపిస్తుం ది. ఆయా కార్యాలయంలో నుంచి బయటకు చూస్తే కిటికీల అవతల వైపు చిట్టడవులు కనిపి స్తాయి. కార్యాలయాల వెనుక భారీగా చెట్లు పెరిగి పోయి ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేస్తు న్నాయి. ఈ కార్యాలయంలోకి పాములు వచ్చిన ఘటనలు అనేకం ఉన్నాయి. అయినప్పటికీ అధికా రులు మాత్రం చిట్టడవిని శుభ్రం చేసే కార్యక్రమం మాత్రం చేపట్టడం లేదు.

వెనుకంతా చెత్తే..

ప్రభుత్వం కార్యాలయాల్లోని చెత్త కాగితాలను కిటి కీల నుంచి వెనుక వైపు విసిరేస్తున్నారు. దీంతో వెనుక వైపు అపరిశుభ్రంగా తయారవుతోంది. జిల్లా స్థాయి అధికారులు ఉండే ఈ ప్రాంగణం తుప్పలు, చెత్తతో దర్శనమివ్వడంపై సర్వత్రా విమ ర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి తమ కార్యాలయాల వెనుక చెత్త, తుప్పలు తొలగించాలి.


పేరుకుపోయిన చెత్తా చెదారం

పారదర్శకంగా అర్జీల పరిష్కారం

రాజమహేంద్రవరం సిటీ: ప్రజా సమస్యల పరి ష్కార వేదిక ద్వారా అందే అర్జీలను పారదర్శకం గా, జవాబుదారీతనంతో, అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని నగరపాలక సంస్థ సెక్రటరీ శైలజావల్లి అధికారులను ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో పలు సమస్యలపై ప్రజలు 26 అర్జీలు అందజేశారు. వాటికి సమగ్రమైన, సంతృప్తికరమైన పరి ష్కారం చూపించాలని శైలజావల్లి ఆదేశించారు. అధికారుల దృష్టికి సమస్యను తీసుకువస్తే పరి ష్కారమవుతుందనే ఆశతో ప్రజలు గ్రీవెన్స్ సెల్‌ను ఆశ్రయిస్తున్నారన్నారు. అర్జీదారుడు పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా పనిచేయా లన్నారు. విభాగాధిపతులే క్షేత్రస్థాయి పరిశీల నకు వెళ్లి సమస్యను పరిష్కరించాలన్నారు. కార్య క్రమంలో సిటీ ప్లానర్ జి.కోటయ్య, రెవెన్యూ ఆఫీసర్ సీహెచ్ శ్రీనివాసరావు, మేనేజర్ ఎండీ అబ్దుల్ మాలిక్, అన్ని విభాగాల హెచ్‌ఓడీలు, అధికారులు పాల్గొన్నారు.

జవాబులు రాయడానికి ప్రత్యేక బుక్‌లెట్స్


బుక్‌లెట్స్ పంపిణీ చేస్తున్న డీఐ దిలీప్ కుమార్

కంబాలచెరువు: అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఒక ప్రత్యేక బుక్ లెట్స్ లో జవా బులు రాయాల్సి ఉంటుందని అర్బన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ బి.దిలీప్ కుమార్ తెలిపారు. స్థానిక ఎస్‌కేవీటీ ప్రభుత్వ ఉన్నత పాఠ శాల స్టాక్ పాయింట్‌లో సోమవారం ప్రధానోపా ధ్యాయులకు బుక్ లెట్స్ పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఐ మాట్లాడుతూ ఒకటి నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు ఏటా రెండు ఎస్ఏ (సమ్మెటివ్ ఎసెస్మెంట్), నాలుగు ఎఫ్ఏ (ఫార్మెటివ్ ఎసెస్మెంట్) పరీక్షలు నిర్వహిస్తున్నార న్నారు. ఇప్పటి వరకూ ప్రతి పరీక్షకు ప్రశ్న పత్రంతో పాటు జవాబులు రాసేందుకు కాగితాలు ఇస్తున్నా రన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి అన్ని రకాల పరీక్షలకు సమాధానాల్ని రాసేలా ఒకే బుక్ లెట్‌ను రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ ప్రత్యేకంగా ముద్రించిందన్నారు. ఆ బుక్ లెట్‌లో ఏ పరీక్షలు ఎప్పుడు నిర్వహిస్తారనే వివరాలతో పాటు ఓఎమ్ ఆర్ ఎలా నింపాలి, ప్రశ్నలకు జవాబులు ఎలా రాయాలో అవగాహన కల్పించేలా కొన్ని పేజీలు ముద్రించారన్నారు. గణితానికి సంబంధించి గ్రాఫ్, సాంఘికశాస్త్రం మ్యాప్‌లతోనూ పేజీలు ముద్రించా రన్నారు. 1, 2 తరగతుల విద్యార్థులకు మూడు, 3 నుంచి 5 తరగతుల విద్యార్థులకు నాలుగు, 6, 7 తరగతుల విద్యార్థులకు ఆరు, 8 నుంచి 10 తర గతుల విద్యార్థులకు ఏడు చొప్పున బుక్ లెట్స్ ఉం టాయన్నారు. కార్యక్రమంలో సీఆర్‌యంటీ జయం తి శాస్త్రి, జె.శ్రీనివాసరావు, పబ్బిసీడి ప్రసాద్, ఇం దిర, కోటేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

కంబాలచెరువు: సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో విద్యా ర్థులకు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడుతూ విద్యార్థుల్లో అవగాహన, పారదర్శకత, ప్రజా స్వామిక పాలనలో పాల్గొనే ఆత్మవిశ్వాసాన్ని పెం పొందించడమే ఈ పోటీల ఉద్దేశమన్నారు. సమా చార హక్కు చట్టం ప్రజలకు అధికారాన్ని కల్పిస్తూ, ప్రజా వ్యవస్థపై నమ్మకాన్ని బలపరిచిందన్నారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా కె.ఆనందరావు, జరీ నాబేగం, డాక్టర్ కె.సురేష్, ఎస్.సూర్యనారాయణ, సంజీవ్ కుమార్, డాక్టర్ సీతామహాలక్ష్మి, డాక్టర్ డీవీ ఎస్ మూర్తి వ్యవహరించారు.

ఫెలోషిప్ జాయింట్ సెక్రటరీగా టాటా విక్టర్


పి.టాటా విక్టర్

రాజమహేంద్రవరం రూరల్: ఆల్ ఇండియా బిషప్స్ అండ్ పాస్టర్స్ ఫెలోషిప్ నేషనల్ జాయింట్ సెక్రటరీగా రాజవోలు గ్రామానికి చెం దిన రెవరెండ్ పి.టాటా విక్టర్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా ఆయనను సోమవారం ఘనంగా సన్మానించారు. బిషప్ కె.ప్రతాప్ సిన్హా మాట్లాడుతూ టాటా విక్టర్ జాతీయ నాయకుడిగా ఎంపిక కావడం అభినంద నీయమన్నారు.

పాల ఆస్పత్రిలో గైనకాలజిస్ట్‌ను నియమించాలి


వినతిపత్రం అందజేస్తున్న కొండబాబు

రాజమహేంద్రవరం సిటీ: పేదలకు 24 గంటలూ ప్రసూతి వైద్యసేవలు అందించే పాల ఆస్పత్రిగా పేరు పొందిన నగర పాలక సంస్థ ఫస్ట్ రిఫరల్ యూనిట్‌లో తక్షణమే గైనకాలజిస్ట్‌ను నియమిం చాలని మాజీ కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు కోరారు. ఈ మేరకు సోమవారం నగర పాలక సంస్థ అధికారులకు విన తిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేద మహిళలకు సుమారు ఆరు దశాబ్దాలకు పైగా వైద్య సేవలు అందించిన నగరపాలక సంస్థ పాల ఆసు పత్రి (ఫస్ట్ రిఫరల్ యూనిట్)లో ప్రసూతి వైద్య సేవలు అందించే గైనకాలజిస్ట్ లేరన్నారు. దీంతో చుట్టు ప్రక్కల ప్రాంతాలకు చెందిన గర్భిణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. జిల్లా కలెక్టర్ ఇప్పటికైనా స్పందించి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ ఆస్పత్రిని ప్రస్తుతం ఒకరిద్దరు మహిళ ఉద్యోగులతో నడుపుతున్నారని, కేవలం పేరుకు మాత్రమే ఆసుపత్రిగా ఉందన్నారు.

నిస్వార్థ ప్రజా సేవకుడు ‘మండలి’


కృష్ణారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న ప్రముఖులు

సీటీఆర్ఐ: దివిసీమ గాంధీగా పేరొందిన మండలి వెంకట కృష్ణారావు శత జయంతి ప్రారంభ ఉత్సవం నర్తన రుషి డాక్టర్ సప్పా దుర్గా ప్రసాద్ నేతృత్వంలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ కృష్ణారావు దివిసీమ ఉప్పెన సమయంలో మంత్రి పదవిని కూడా వదిలేసి లక్షల మందిని ఆదుకున్నారన్నారు. నాగార్జున విశ్వవిద్యా లయం ఏర్పాటుకు కృషి చేశారని, ప్రపంచ తెలుగు మహాసభలు ఘనంగా నిర్వహించిన నిరాడంబ రుడు, నిస్వార్థ ప్రజా సేవకుడు ఆయన అన్నారు. కృష్ణారావు శత జయంతిని నగరంలోని నటరాజ నృత్యనికేతన్ లో ప్రారంభించడం తన పూర్వజన్మ సుకృతమన్నారు. కార్యక్రమంలో ఆదిరెడ్డి అప్పా రావు, కృష్ణకుమార్, పీవీబీ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

పూల వర్తక సంఘం అధ్యక్షుడిగా దుర్గారావు


నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సంఘ సభ్యులు

కడియం: కడియపుసావరం పుష్పలత పూల వర్తక సంఘం నూతన అధ్యక్షుడిగా ప్రముఖ పూల వ్యాపారి గంధం దుర్గారావు ఏకగ్రీవంగా ఎంపిక య్యారు. కమిటీ అధ్యక్షుడిగా ఇప్పటి వరకు సేవ లందించిన చెన్నా శ్రీనివాసరావు తన బాధ్యతలను దుర్గారావుకు బదలాయించారు. స్థానిక పుష్పా లత పూల వర్తక సంఘ భవనంలో ఆదివారం రాత్రి జరిగిన ఈ కార్యక్రమంలో నూతన అధ్య క్షుడు దుర్గారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిలో నియమించిన కమిటీ పెద్దలకు, సభ్యు లకు కృతజ్ఞతలు తెలిపారు. వ్యాపారుల సమస్య లను పరిష్కరించేందుకు, వారి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. నూతన కమిటీ ఉపాధ్య క్షుడిగా కేశవరపు అర్జున్, సెక్రటరీగా మంగిన దుర్గారావు, జాయింట్ సెక్రటరీగా వరగోగుల శ్రీను, జ్యోతుల వీరబాబు, సభ్యులుగా 14 మం దిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి సంఘ గౌరవ అధ్యక్షుడు వరగోగుల వెంక టేశ్వరరావు, సర్పంచ్ చెక్కపల్లి మురళీకృష్ణ, మాధ వరాయుడుపాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, రూరల్ బీజేపీ ఇన్‌చార్జి ఆకుల శ్రీధర్, వెలుగుబం టి నాని, ముద్రగడ జమ్మి, సాపిరెడ్డి కామేష్, మాజీ సర్పంచ్ తుమ్మెద వరహాలరాజు తదితరులు శుభా కాంక్షలు తెలిపారు.

పారిశుద్ధ్య పనులపై ఫిర్యాదులు రాకూడదు

- కలెక్టర్ ప్రశాంతి
- నగరంలో పర్యటన


క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్న కలెక్టర్ ప్రశాంతి

రాజమహేంద్రవరం సిటీ: నగరంలో పారిశుద్ధ్య పనులను ఫిర్యాదులు రాకుండా పకడ్బందీగా నిర్వ హించాలని అధికారులను కలెక్టర్, ఇన్‌చార్జి కమిషనర్ పి.ప్రశాంతి ఆదేశించారు. నగరంలోని మఠం వీధితో సహా పలు ప్రాంతాలలో సోమవారం నగర ఆరోగ్యశాఖాధికారులతో కలసి ఆమె పర్యటించారు. ఎన్ని గృహాలు ఉన్నాయి, ఎం త మంది పారిశుద్ధ్య సిబ్బంది విధులు నిర్వహి స్తున్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. శానిటే షన్, సైడ్ డ్రెయిన్ల నిర్వహణ విధానాన్ని పరిశీలించి సిబ్బందికి పలు ఆదేశాలిచ్చారు. ఇంటింటికీ చెత్త సేకరణ నూరుశాతం జరగాలన్నారు. వారానికొ కసారి ప్రతి వీధిలో పూడికతీత పనులు చేపట్టాలని, డ్రైనేజీలపై ఆక్రమణలు ఉంటే పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమన్వయం చేసుకుని తొలగించాలని ఆదేశించారు. డ్రైనేజీ కాలువల్లో పైపులు, ఇతరత్రా ఆటంకాలు ఉంటే ఇంజనీరింగ్ విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లి తొలగించాలని సూచించారు. ఇకపై ప్రతి వారం ఐవీఆర్ఎస్ జరు గుతుందని, పారిశుద్ధ్య సిబ్బంది అప్రమత్తంగా ఉం డాలని ఆదేశించారు. ప్రజలు కూడా వ్యక్తిగతంగా పారిశుద్ధ్య కార్యక్రమాలలో భాగస్వామ్యం పం చుకుంటేనే నగరం మరింత సుందరీకరణ దిశగా అడుగులు వేస్తుందన్నారు.

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరణ

కంబాలచెరువు: ఆర్ట్స్ కళాశాలలో ఆరు రోజుల పాటు జరగనున్న అంతర్జాతీయ ఫ్యాకల్టీ డెవలప్ మెంట్ ప్రోగ్రాం పోస్టర్‌ను ప్రిన్సిపల్ డాక్టర్ రామ చంద్ర ఆర్‌కే సోమవారం ఆవిష్కరించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ, ఫిజిక్స్, ఐక్యుఏసీ ఆధ్వర్యంలో ఈ కార్య క్రమం జరుగుతుందన్నారు. సెప్టెంబర్‌లో 15 నుం చి 20వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో తరగతులు జరు గుతాయన్నారు. ఆరు రోజుల శిక్షణ కార్యక్రమంతో వచ్చిన సర్టిఫికెట్.. అధ్యాపకులకు కెరీర్ అడ్వాన్స్ స్కీంకు ఉపయోగపడుతుందన్నారు. దీనికి రాష్ట్రం లోని ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల అధ్యాపకులు, ఇండస్ట్రీ, పీజీ విద్యార్థులు అటల్ ఎఫ్‌డీపీ పోర్టల్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. ఈ ప్రోగ్రాంలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులు ప్రసంగిస్తార న్నారు. కార్యక్రమంలో ఐక్యుఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఏఏ అన్నపూర్ణ, అకడమిక్ కో ఆర్డినేటర్ డాక్టర్ రాజేశ్వరి, రసాయన శాస్త్ర విభాగాధిపతి టి.శ్రీనివాసరావు, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కోమలలక్ష్మి, ఎఫ్‌డీపీ సమన్వయకర్తలు డాక్టర్ పి.సురేఖ, డాక్టర్ సంజీవ్ కుమార్ తదిత రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

కంబాలచెరువు: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు వివిధ సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉం డాలని రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు డాక్టర్ జి.మహాలక్ష్మి అన్నారు. వంకాయల వారి వీధిలోని సిటీ మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలలో సోమవారం పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెడ్ క్రాస్ సంస్థ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ పి.రాంబాబు.. ప్రథమ చికిత్స గురించి వివరించారు. అగ్ని ప్రమాదం, తుపాను, భూకంపం వంటి వాటి నుంచి ఎలా రక్షించుకోవాలో అవగా హన కల్పించుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగ పడుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శతవర్ష దీక్షలో భాగస్వాములు కావాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు తదితరులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): ఈ నెల 16 నుంచి నవంబర్ 23వ తేదీ వరకూ నిర్వ హించే సత్యసాయిబాబా శతవర్ష జన్మదినోత్సవ దీక్షలను (100 రోజుల దీక్ష కార్యక్రమాలు) విజయ వంతం చేయాలని సత్యసాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు బులుసు వెంకటేశ్వర్లు కోరారు. ఆల్కా ట్‌తోటలోని సత్యసాయి సమాజ సేవా మందిరం లో సోమవారం నిర్వహించిన జిల్లా పదాధికారుల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లా డారు. నిరంతరం బాబా నామాన్ని జపిస్తూ, ఆయన చూపిన బాటలో పయనిస్తూ శతవర్ష దీక్షలో అందరూ భాగస్వాములై జీవితాన్ని సార్థకత చేసు కోవాలన్నారు. వ్యక్తిగతంగా, సామూహికంగా వం ద రోజులు నిర్వహించే ఈ దీక్షలను స్వీయ పరివ ర్తన కోసం చేపట్టాలన్నారు. వాటికి సంబంధించిన నిబంధన పుస్తకాలు, ఇంటింటా భజనల పోస్టర్లను ఆవిష్కరించారు. జిల్లా సేవాదళ సమన్వయకర్తలు రోహిణి కుమార్, రామలక్ష్మి మాట్లాడుతూ ప్రశాంతి నిలయంలో చేపట్టే సేవలు, తీసుకోవాల్సిన జాగ్రత్త లను వివరించారు. సమావేశంలో రాజమహేం ద్రవరం గురుకులం కరస్పాండెంట్ అయోధ్యుల శ్యాంసుందర్, మందిరం అధ్యక్ష, కార్యదర్శులు దం డమూడి గిరిధర్, ఘంటా హనుమంతరావు, జోనల్ కన్వీనర్లు త్రిమూర్తులు, విజయసాయి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ‘జిత్ నోట.. కిషోర్ పాట’


గాయకుడు శ్రీరామమూర్తిని సత్కరిస్తున్న జిత్‌మోహన్‌మిత్ర తదితరులు

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): తన ఆర్కెస్ట్రా ద్వారా 70 ఏళ్ల బహుభాషా గాయకుడు కిషోర్ కుమార్ పాటలు పాడి, ఆంధ్ర కిషోర్‌గా గుర్తిం పు తెచ్చుకున్నానని ఆర్కెస్ట్రా పితామహుడు, నట, గాయకుడు శ్రీపాద జిత్‌మోహన్‌మిత్ర అన్నారు. గాన గంధర్వ కిషోర్ కుమార్ జయంతి సందర్భంగా జిత్ మోహనమిత్ర కళావేదికపై సోమవారం సాయంత్రం 70 ఏళ్లుగా జిత్ నోట కిషోర్ పాట అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనపర్తికి చెందిన గాయకుడు, కవి దర్భా శ్రీరామమూర్తికి గాన గం ధర్వ ఘంటసాల పురస్కారం అందించి, సత్కరిం చారు. ఆర్కెస్ట్రా గాయకులు శ్రీపాద మిత్ర, డా.వంక బాలకృష్ణ, మంగళంపల్లి సూర్య కుమారి, విశ్వనాథ్, డాక్టర్ హరి, డాక్టర్ హేమా నళిని, కృష్ణ, పోస్టల్ ప్రసాద్, తదితరులు కిషోర్ కుమార్ పాటలు పాడి స్వర నీరాజనం అర్పించారు.

ప్రమాదాల నివారణకు ‘ఫేస్ వాష్’


డ్రైవర్‌తో ఫేస్ వాష్ చేయిస్తున్న పోలీసులు

కంబాలచెరువు: జాతీయ రహదారిపై రోడ్డు ప్రమా దాలు జరగకుండా చూడడంతో పాటు ప్రజలకు భద్రత, భరోసా కల్పించేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా సోమవారం రాత్రి డ్రైవర్లకు ఫేస్ వాష్ అండ్ గో కార్యక్రమం నిర్వహిం చారు. ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి గస్తీని మరింత కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేకంగా పోలీసు బృందాలను, పోలీసు వాహనాలను ఏర్పాటు చేశారు. ముమ్మరంగా వాహనాల తని ఖీలు చేశారు. రహదారి ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేపట్టారు. రాత్రి పూట హైవేపై ప్రయాణించే వాహనదారులకు కూడా ఫేస్ వాష్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

నేడు ‘టీ తాగుతూ మాట్లాడుకుందాం’

కడియం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు ‘రండి.. టీ తాగుతూ మాట్లాడుకుందాం’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యదర్శి విల్సన్ పాల్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సమస్యలను ఒక వీడియో రూపంలో తీసుకురానున్నామన్నారు. ఉద్యోగుల హక్కులపై అందరిని చైతన్య పరిచి, సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వమే స్పష్టమైన పరిష్కారమార్గం చూపేలా సూచనను చేస్తూ ఉద్యో గుల ఆమోదం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిం చటానికి రాష్ట్ర సంఘం పిలుపునిచ్చిందన్నారు. కడియం మండలంలోని ప్రభుత్వ ఉద్యోగులం దరూ హాజరు కావాలని కోరారు.

బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే రెండేళ్ల జైలు


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

రాజమహేంద్రవరం రూరల్: బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే రెండేళ్ల జైలు, లేదా రూ.లక్ష జరిమానా విధిస్తారని జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ జి.క్రాంతిలాల్ అన్నారు. బొమ్మూరులోని జిల్లా ప్రభుత్వ గిరిజన బాలికల సంక్షేమ రెసిడెన్షి యల్ స్కూల్లో సోమవారం బేటీ బచావో – బేటీ పడావోలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా క్రాంతిలాల్ మాట్లాడుతూ బాల్య వివాహ నిషేధ చట్టం గురించి వివరించారు. కనీస వివాహ వయసు అబ్బాయికి 21 ఏళ్లు, అమ్మాయికి 18 ఏళ్లు అన్నారు. అవి నిండకుం డా వివాహం జరిపిస్తే అది బాల్యవివాహం అవుతుం దన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుం టే, సంబంధిత బాల్యవివాహ నిషేధ అధికారులకు లేదా చైల్డ్ హెల్ప్‌లైన్ –1098 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. జిల్లా బాలల పరిర క్షణ విభాగం లీగల్ కమ్ ప్రొబేషన్ ఆఫీసర్ ఎస్. శ్రీగౌరీ మాట్లాడుతూ లైంగిక వేధింపుల నిర్మూలన వ్యతిరేక చట్టం గురించి వివరించారు.